విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ తనిఖీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమల్ భాష తనిఖీ చేశారు. హాస్పిటల్లో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హాస్పిటల్లో ఉన్న ప్రసవ రూములు, మందులు నిల్వ ఉంచే గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. మందులు పేర్చే విధంగా రూములో ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు కొంతమంది రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని దానిపై ఆరా తీశారు. అనంతరం జీఎం కొత్తూరులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి కాంత్, డాక్టర్ చంద్రశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రకాష్, నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు చిన్నతల్లి పాల్గొన్నారు.

చరణ్ గ్రూప్ భూములపై విచారణ

విశాలాంధ్ర - రావికమతం: మండలంలోని తట్టబంద పంచాయతీ పొర్లుపాలెంలో గ్రామస్తులు ఆందోళన మేరకు చరణ్ గ్రూప్ భూములపై విచారణ చేస్తున్నామని రావికమతం తహశీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. 'చరణ్ గ్రూపు' వెంచర్‌లో గెడ్డలు, చెక్ డాములు కప్పి వేసిన విషయం వాస్తవమే అన్నారు. అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు తెలియ పరుస్తామని తెలిపారు. డీఫారం భూములు ఉన్న ఎడల వాటిని గుర్తించి పట్టాదారులకు అప్పగిస్తామన్నారు. అయితే తహశీల్దార్ చరణ్ గ్రూపు వెంచర్‌లో ఉన్న రామాలయం నుంచి ప్రభుత్వ భూమి ఉన్నట్టుగా కొద్దిమేర గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోకివాడ రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, మండల సర్వే యర్ రొంగలి సత్యనారాయణ, వీఆర్వో గెంజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద మార్గదర్శకాలను ఆచరించాలి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం యలమంచిలి మున్సిపాలిటీ కొక్కిరాపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు మొక్కలు నాటారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళు లర్పించిన ఆయన కొక్కిరాపల్లి గ్రామంలో గల చెరువు వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల కరెస్పాం డెంట్ మజ్జి వీరబాబు, గ్రామ పెద్దలు మజ్జి రాంబాబు, బైరాభట్ల శివరాం, గొర్లె శివన్నా రాయణ(నానాజీ), కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పోలరౌతు రాము, కె. అప్పల రాజు, నానాజీ, లక్ష్మణరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మనం తీసుకున్న ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - చోడవరం: మనం రోజూ తీసుకునే ఆహారంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఆద్య దంత వైద్యశాల వైద్యులు కె.ఎన్.ఎన్.రెడ్డి అన్నారు. స్థానిక కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు డి.అమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నోటితో తీసుకునే ఆహారం వలన వ్యాధులు సోకకుండా వుండాలంటే ఎప్పటికప్పుడు దంతాలు శుభ్రపరుచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆద్య డెంటల్ కేర్ స్త్రీల దంత వైద్యులు కె.దీపికా రెడ్డి, గ్రామీణ వైద్యుల కార్యవర్గ సభ్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జోషి, ఎం.తిరుపతిరావు, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాజు, జిల్లా అధ్యక్షులు ఆదారి రమణ, జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, చోడవరం డివిజన్ అధ్యక్షుడు డి.అమిత్ కుమార్, ప్రచార కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి ఐ.కొండలరావు పాల్గొన్నారు.

హాకీ పోటీలకు వెళ్లిన పట్టణ క్రీడాకారులు

విశాలాంధ్ర - యలమంచిలి: ఆంధ్రప్రదేశ్ హాకీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా నంద్యాలలో ఈ నెల 14 నుండి 16 వరకు జరగనున్న 13వ హాకీ అంతర జిల్లాల జూనియర్ మెన్ చాంపియన్షిప్ 2023 పోటీలలో మొట్టమెదటి సారిగా అనకాపల్లి జిల్లా తరుపున పాల్గొనేందుకు గురువారం యలమంచిలి హాకీ జట్టు బయల్దేరి వెళ్లినట్టు జిల్లా హాకీ అసోసియేషన్ కోఆర్డినేటర్, యల మంచిలి హాకీ అసోసియేషన్ సెక్రటరీ కొఠారు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్, లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఎ.వీరునాయుడు ఆర్థిక సహాయంతో సమకూర్చిన టీ షర్ట్స్, యూనిఫామ్స్‌ని టిడిపి పట్టణ కార్యదర్శి ఆదారి రమణ బాబు చేతుల మీదుగా అందజేశారు. అనకాపల్లి జిల్లా జట్టు జూనియర్ మెన్ కేటగిరీలో మొద టిసారి రాష్ట్ర పోటీలలో పాల్గొననున్న జట్టుకు వైహెచ్ఎ ప్రెసిడెంట్ జి.వి.రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జట్టుకు మేనేజర్‌గా సీనియర్ క్రీడాకారులు రాజా, జట్టుకు కోచ్‌గా సీనియర్ క్రీడాకారులు శెట్టి రమేష్‌లు ఉంటారని తెలిపారు.

విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - మాడుగుల: సంస్కృతి సాంప్రదాయాలను చాటడంలో సంక్రాంతి పండగకు విశిష్టత ఉందని టీడీపీ మాడుగుల నియోజకవర్గ నాయకులు, వివేకనంద విద్యాసంస్థల చైర్మన్ పైలా ప్రసాద అన్నారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో గురువారం సిబ్బంది సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పైలా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో సడక్ సురక్ష వారోత్సవాలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కేంద్రప్రభుత్వం ఆదేశాలు మేరకు స్టీలు ప్లాంట్‌లో సడక్ సురక్ష వారోత్సవాలు గురువారం ప్రారంభించారు. ఉక్కు బిసి గేటు వద్ద జనరల్ షిఫ్ట్‌కు హాజరయ్యే కార్మికులు, ద్విచక్ర వాహన దారులు శిరస్త్రాణం (హెల్మెట్) తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ నెల 17 వరకు జరిగే ఈ భద్రత వారోత్సవాలు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఉక్కు గుర్తింపు సంఘం, ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి జమ్ముల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు యేల్లేటి శ్రీనివాసరావు, వరసల బాలక్రిష్ణ, ఐ.శ్రీనివాస్, వెంకటరావు, స్టీల్ ఎఫ్ఎండి హెచ్‌ఓడి సురేంద్ర, భద్రత విభాగం అధికారి రంగారావు, హెచ్‌ఆర్ అధికారి సూరిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ట్వింకిల్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పెద గంట్యాడ: ట్వింకిల్ విద్యా నికేతన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వ హించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండగ ప్రాధాన్యతను ప్రిన్సి పాల్ బి.శాంతి విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎం పాలెం ట్రాఫిక్ సీఐగా నల్లి సాయి

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖ జిల్లా నార్త్ సబ్ డివి జన్ పిఎం పాలెం ట్రాఫిక్ సీఐగా నల్లి సాయి గురువారం సిఐ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. సీసీఎస్‌లో విధులు నిర్వర్తించే ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ సిఐగా పని చేసిన టివి విజయ కుమార్ విశాఖ సిటీ వి.ఆర్‌గా బదిలీపై వెళ్లారు. ట్రాఫిక్ పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సీఐ నల్లి సాయి అన్నారు.

21న తెప్పోత్సవం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం సింహాద్రినాధుని తెప్ప తిరునాళ్ళ (తెప్పోత్సవం) ఈనెల 21వ తేదీన జరుగనున్నట్లు ఇన్‌చార్జ్ ఈఓ వి.త్రినాధరావు, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈఓ నరసింహరాజు, పర్య వేక్షకులు పి.శ్రీనివాసరావు తెలిపారు. ముందస్తుగా హంస వాహనం ట్రైల్ రన్‌ను కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెప్పోత్సంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఈ 2 రాంబాబు, డీఈ నాగేశ్వరరావు తెలిపారు.

తపాలా సేవలపై అవగాహన

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: తపాలా సేవలు వాటి ప్రయోజనాలపై ప్రజలకు గురువారం ఇంటింటా తిరుగుతూ ఆ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. మండలం తూటంగి పంచాయతీ పోస్ట్ మాస్టర్ ఆధ్వర్యంలో అరకు ఆర్ఎస్ పోస్ట్‌మాస్టర్ కె.సుందరరావు ప్రజలకు ఇండియన్ పోస్ట్ ద్వారా బీమా పథకాలు, వాటితో వచ్చే లాభాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సీతారాం, ప్రజలు పాల్గొన్నారు.

బీపీ కల్లాలులో క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి, శరీర ధృవత్వానికి క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు కార్యదర్శి బంటుపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి, సచివాలయ సమన్వయకర్త కోన శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త బంటుపల్లి సాధూరావు, ఆర్గనైజర్స్ దుర్గా నరసింహనాయుడు, రానా పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పరవాడ: సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, బల్లాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పరవాడ సీఐ పెద్దిరెడ్ల ఈశ్వరారావు హెచ్చరించారు. దీనికి సంబంధించి గురువారం అయిన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోడి పందాలు నిర్వహించడం, స్థలాలు ఇవ్వడం, పేకాట, బల్లాట నేరమన్నారు. మండల పరిధిలోని ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా 9440796038కు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

డొంకరాయిలో నీరు విడుదల

విశాలాంధ్ర - సీలేరు: డొంకరాయి పవర్ కెనాల్ నుంచి నాలుగు వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తున్నా మని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.కె.వి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ కెనాల్ ఇన్‌సైడ్ పనులు పూర్తి కావడంతో ఈ నెల 5 నుంచి క్రమక్రమంగా నీటి విడుదల సామర్థ్యం పెం చుతూ వచ్చామన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం డొంకరాయి జలాశయం నుంచి కెనాల్‌లోకి 11.5 అడుగుల మేరకు (4వేల క్యూసెక్కుల) నీటిని విడుదల చేస్తున్నామన్నారు. పవర్ కెనాల్ గండి మరమ్మత్తుల అవుట్‌సైడ్ రాయి ప్యాకింగ్, ఇతర పనులు మరో పది నుంచి 15 రోజుల వ్యవధిలో పూర్తవుతాయని ఎస్‌ఈ ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

యల్లాప్రగడకు గీతం ఘన నివాళి

విశాలాంధ్ర - మధురవాడ: ఔషధ రంగంలో భారతదేశం గర్వించదగ్గ పరిశోధనలు చేసి ప్రజల జీవితాలలో కాపాడే మందులను కనుగొన్న డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు చిరస్మరణీయుడని గీతం విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు 128వ జయంతి సభలో వైస్ ఛాన్సలర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆవరణలోని డాక్టర్ సుబ్బారావు విగ్రహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం ఆయన విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ రానున్న రోజులలో దేశం గర్వించదగ్గ పరిశోధనలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణ శేఖరన్, ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు పాల్గొని స్వర్గీయ యల్లాప్రగడ సుబ్బారావు విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఫార్మస్యూటికల్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవీఎంసీలో కొనసాగుతున్న అనధికార నిర్మాణాలు కూల్చివేత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో పెరిగిపోతున్న అనాధికార నిర్మాణాల కట్టడికి కమిషనర్ కళ్లెం వేస్తున్నారు. నగరంలో అనేక జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా గురువారం 57వ వార్డు జోన్ 5 ఏసీపీ రమణమూర్తి ఆధ్వర్యంలో పంజాబీ దాబా వెనుక ఉన్న సాకేతపురంలో బ్రిక్ వర్క్ మిషనరీ షెడ్ నిర్మాణాన్ని కూల్చివేశారు. 25వ వార్డు జోన్ 3లో ఏసీపీ కె.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో టీపీఎస్ తేజ సీతం పేటలో పార్కింగ్ స్థలంలో కట్టిన కట్టడాన్ని జీవీ ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. అలాగే వివిధ జోన్లలో అనధికార నిర్మాణాల కూల్చి వేత వివ రాలను జీవీఎంసీ కమిషనర్ ప్రకటనలో తెలియజేశారు.

అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఏయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని తీర్చి దిద్దడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ సెనేట్ మందిరంలో అమెరికా, స్విర్జర్లాండ్, జర్మనీ దేశ ప్రతినిధులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఇటీవల కాలంలో ఏయూలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులకు విద్యను అందించే కేంద్రంగా ఏయూ నిలుస్తోందన్నారు. జ్ఞానానికి కేంద్రంగా, ఆవిష్కరణలకు నిలయంగా ఏయూను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. ఏయూ పాలక మండలి సభ్యులు వి.ఏసుపాదం మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని అమెరికా, యూరవ్ ఖండాలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం చేసే దిశగా ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్ ఆచార్య శ్రీనివాస్, చీఫ్ వార్డెన్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ రాజమాణిక్యం, డాక్టర్ కె.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులు ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని సత్కరించారు. ఏయూ తరవున పాలక మండలి సభ్యులు యేసుపాదంను సత్కరించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవో-1 దగ్ధం

విశాలాంధ్ర - అనకాపల్లి: ఊరేగింపులు, నిరసన కార్యక్రమాలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు నిర్వహించకుండా ప్రతిపక్షాలు గొంతు నొక్కేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి కాపీలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. స్థానిక సర్వకామాంధ పార్క్ ఏరియాలో జీవో కాపీలను దగ్ధం చేస్తూ ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం మాట్లాడారు. ఎక్కడో అజాగ్రత్తగా జరిగిన సంఘటనను సాకుగా చూపి రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు ఊరేగింపులను, సభలను నిర్వహించ రాదని తీసుకువచ్చిన జీవో నెం-1 రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రజాస్వామ్య హక్కును కాలరాయడమేనని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీరామదాసు అబ్బులు, తాకాసి వెంకటేశ్వరరావు, ముక్కమల చిన్ని, సరగడం సుబ్రహ్మణ్యం, గణేష్, అంబికేశ్వరరావు, మద్దాల రాము, కోరుమిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

భీంపోలులో గడప గడపకూ

విశాలాంధ్ర - అనంతగిరి: భీంపోలు గ్రామ సచివాలయం పరిధిలో గల పలు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతమైంది. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రతి గడపను సందర్శించి పథకాలను వివరించారు.

అర్హత కలిగిన కుటుంబాలు సంక్షేమ ఫలాలు పొందడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా అర్హులు ఉంటే నవరత్నాలు అందజేస్తామ న్నారు. తమ ప్రభుత్వ పాలనలో అర్హుల ందరికీ సంక్షేమ ఫలాలు అందాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టిన వెలుగు సీసీ త్రినాధరావుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఏపీఎంను పిలిచి హాజరుకాని వెలుగు సీసీకి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల వైసీపీ అధ్యక్షులు శెట్టి ఆనంద్, ఎంపీటీసీ అశోక్ కుమార్, అరుకు మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ, గుమ్మకొట ఎంపీటీసీ తవిటి నాయుడు, సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఎంపీడీవో హర్షిత, పంచాయతీల విస్తరణ అధికారి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

హత్యా నేరంపై ముద్దాయికి ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - కే.కోటపాడు: చెల్లెలు వరుస అయిన యువతితో ప్రేమా యణం కొనసాగించి పథకం ప్రకారం హత్య చేసి రహస్యంగా గోతిలో పూడ్చుతున్న ముద్దాయికి చోడవరం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, 1500 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. ఎస్సై ధనుంజయ్ అందించిన వివరాల మేరకు దేవరాపల్లి మండలం వెంకటరాజపురం గ్రామానికి చెందిన లెక్కల దేవుడు నాయుడు కే కోటపాడు మండలం ఆర్లే గ్రామంలో కోళ్ల ఫారం అద్దెకి తీసుకుని నిర్వహిస్తుండేవాడు. వెంకటరాజపురం గ్రామానికి చెందిన చెల్లెలు వరస అయిన లెక్కల సంధ్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. లెక్కల సంధ్య నర్సింగు కోర్సు చదువుతుంది. కాలేజీకి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి లెక్కలు దేవుడు నాయుడు వద్ద ఉండిపోయింది. ఈ విషయం తెలిసి పెద్దలు పలుమార్లు మందలించారు. 2018 ఆగస్టు 15వ తేదీన ఆర్లే గ్రామంలో కోళ్ల ఫారం వద్ద అనుమానాస్పదం గా సంధ్య మృతి చెందింది. ఆ మృతదేహాన్ని రహస్యంగా కోళ్ల ఫారంలోనే ఒక పెద్ద గొయ్యి తీసి పూడ్చి పెట్టడానికి ముద్దాయి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. వెంకటరాజపురం గ్రామానికి చెందిన బండారు భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎన్వి రమణ కేసు నమోదు చేశారు. ముద్దాయిపై 306, 201 ఐ పి సి ప్రకారం కేసు ఫైల్ చేశారు. పలువురు సాక్షులను విచారించిన మీదట ముద్దాయి చేసిన నేరం రుజువైనందున ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. ఈ కేసు అప్పట్లో సంచలనం కలిగించింది.

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర యూత్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జిగా పిరమళ్ల

విశాలాంధ్ర - పాయకరావుపేట: జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర యూత్ ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జిగా మండలంలోని కుమారపురం శివారు రత్నయ్యం పేటకు చెందిన పిరమళ్ల రామకృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. మోసా అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలన్నారు. మత్స్యకారులు రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర యూత్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి పిరమళ్ల రామకృష్ణ మాట్లాడుతూ తనకు కల్పించిన పదవికి న్యాయం చేస్తానని తెలి పారు. ఈ సందర్భంగా రామకృష్ణను కుమారపురం, రత్నయ్యంపేట గ్రామాలకు చెందిన పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్, నియోజవకర్గ ఇన్‌చార్జి పిక్కి కోదండరావు, నీలావు బాల కృష్ణారెడ్డి, నీలాపు చిరంజీవిరెడ్డి, నీలావు అప్పలరెడ్డి, వెంకటరెడ్డి, ఆనందరెడ్డి, జోగారావు, యన్నంరెడ్డి నాగేశ్వరరావురెడ్డి పాల్గొన్నారు.

యువత దేశం కోసం జీవించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: నేటి యువత దేశం కోసం ప్రా ణాలు అర్పించవలసిన అవసరం లేదని, దేశం కోసం జీవిస్తే చాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ సమావేశంలో ఆమె మాట్లాడారు. యువత స్వార్థాన్ని విడనాడి, దేశభక్తితో దేశ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి, ప్రోగ్రాం అధికారులు వి.అంజలి దేవి, ఎ.సంధ్యారాణి, ఎస్.నదియా, బి.పద్మజ తదితతరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొరను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ గురువారం విజయవాడలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా చేపడు తున్న అభివృద్ధి పనులను పీఓ మంత్రికి వివరించారు. ఐటీడీఏ పరిధిలో మిషన్ కనెక్ట్ పాడేరులో నిర్మిస్తున్న రహదారులు వంతె నలు, నాడు నేడు పనులు పురోగతిపై మంత్రికి వివరించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో ఉన్న కోక్కిరాపల్లి ఘాట్ కొత్తపల్లి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా అటవీ శాఖ సిబ్బంది ఘాటిలో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, చెత్తను శుభ్రపరిచినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మూడు చోట్ల డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బీఓలు ప్రసాద్, గంగరాజు, ఏబీవోలు గోవింద్, దివ్య పాల్గొన్నారు.

మిస్టరీ కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - భీమిలి: కట్టుకున్న భార్య ప్రియుడుతో కలిసి భర్తను అతి దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే భీమిలి మండలం మూడో వార్డు వలంద పేటలో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు, వంక పైడ్రాజు (34) అనే వ్యక్తి 30న కనిపించడం లేదని ఆయన భార్య వంక జ్యోతి (26) భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఎంత వెతికినా పైడ్రాజు ఆచూకీ దొరకకపోవడంతో భీమిలి పోలీసులు తనదైన శైలిలో విచారణ చేయగా మృతుని భార్య నిజాన్ని ఒప్పుకుంది.తింటున్న అన్నంలో మత్తుమందు కలిపి తర్వాత ప్రియుడి శ్రీనివాసరావుతో కలిసి తన భర్తను హత్య చేశానని, తర్వాత మృతదేహాన్ని కైలాసగిరి శ్మశాన వాటికలో దహనం చేసి, బూడిదను సముద్రంలో కలిపామని అంగీకరించినట్టు తెలిపారు. మృతుడు అన్నయ్య వంక చిన్నారావు ఫిర్యాదు మేరకు భీమిలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి సిఐ లక్ష్మణ మూర్తి దర్యాప్తు చేశారు.

పేదల కోసం సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండలంలోని కొరుప్రోలు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యనారాయణ, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, రామచంద్రరాజు, అంజి, రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు టీచర్స్ లేఅవుట్, విరాట్ నగర్‌లో జీవీఎంసీ నిధులు 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాలకృష్ణ నగర్ నాగమల్లి లేఔట్‌లో తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యా యని, త్వరలోనే అక్కడ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, నగేష్, రెహమాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తాజంగి జలశయం వద్ద సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - చింతపల్లి: మన్యంలో మూడు రోజులు ముందుగానే మకర సంక్రాంతి సంబరాలు జరిగాయి. అల్లూరి జిల్లా ఇంచార్జి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి కుటుంబ సభ్యులతో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో తాజంగి జలాశయం వద్ద గురువారం మకర సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజంగి సర్పంచ్ మహేశ్వరీ, ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, ఎంపీటీసీ మీనా కుమారి, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, తాజంగి సచివాలయ కన్వీనర్ కిలో సదాశివ, బాబురావు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - హుకుంపేట: హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్‌ఐ సతీష్ అన్నారు. గురువారం అరుకు - పాడేరు ప్రధాన రహదారి రాళ్లగెడ్డ వంతెన వద్ద ఎస్‌ఐ తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఒక వాహనంలో ముగ్గురు ప్రయాణించినా, కనీసం 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు సబ్ కలెక్టర్ బదిలీ

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు సబ్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ బదిలీ అయ్యారు. గత రెండు నెలల క్రితం ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్‌గా చింతూరులో జాయిన్ అయ్యారు. ఇప్పుడు అన్నమయ్య జిల్లా రాజంపేటకు సబ్ కలెక్టర్ బదిలీ అయ్యారు. చింతూరు ఏటకు ఇన్‌చార్జి పీఓ బాధ్యత ఇచ్చారు.

గుడిలోవలో వివేకానంద జయంతి

విశాలాంధ్ర - పద్మనాభం: శ్రీ సరస్వతి విద్యా విహార గుడిలోవ పాఠశాలలో యువతకు స్ఫూర్తి, పెద్దలకు మార్గదర్శి అయిన శ్రీ స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి బాలి రవి ముఖ్య అతిథిగా విచ్చేసి వివేకానందుడి జీవితాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.బి.వి. శ్రీనివాసరావు, ఎస్.సాయి బ్రహ్మాజీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

నర్సీపట్నంలో జన్మభూమి హాల్ట్ కల్పించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: నర్సీపట్నం రైల్వేస్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం కల్పించాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త నగిశెట్టి గంగబాబు ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం రైల్వేస్టేషన్ స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ నర్సీపట్నం రైల్వేస్టేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ రైల్వేస్టేషన్‌కు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉందని, నిత్యం ప్రజలు పక్క జిల్లా అయిన తుని వెళ్లి ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. దీని వల్ల ప్రయాణభారం ఎక్కువై ఇబ్బందులు పడుతున్నారన్నారు. నర్సీపట్నం రైల్వేస్టేషన్‌లో గోదావరి

సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు కూడా ఆగుతాయన్నారు. కావున ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నర్సీపట్నం రైల్వేస్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గొల్లపల్లి సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి, ఉప సర్పంచ్ కొప్పిశెట్టి రామకృష్ణ, ప్రయాణికులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బోర్లు

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో గల కవగుంట గ్రామంలో వైఎస్ఆర్ జలకల రైతులకు నేటికీ విద్యుత్తు, మోటారు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం వేసిన బోర్లు నిరుపయోగంగా ఉన్నాయి. బోర్లు వేసి సంవత్సరం కావస్తున్న వీటిపైన ఎటువంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రైతులకు వ్యవసాయ బోర్లు అవసరమని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ జలకల పేరుతో ప్రతి నియోజకవర్గానికి కొన్ని బోర్ల లారీలను కేటాయించి బోర్లను వేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ ఉపాధి హామీ పథకం నిధులతో బోర్లను ఉచితంగా ఏర్పాటు చేయాలని ఆరోజు ముఖ్యమంత్రి అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే గ్రామానికి చెందిన రైతులు వీపు, అప్పారావు, సమాల వరహాలదొర, కోన అప్పలకొండ, పచ్చి కోర లక్ష్మి , వెచ్చం చిన నాగరాజు లకు చెందిన వ్యవసాయ

పొలాలలో బోర్లను ఇటీవల కాలంగా వేయడం జరిగింది అయితే నేటికి వాటికి విద్యుత్ సదుపాయము మోటార్స్ సదుపాయము ప్రభుత్వం కల్పించాల్సి ఉండగా నేటికీ కల్పించకపోవడంతో రైతులు అసహనానికి గురి అవుతున్నారు రైతులు అందరూ నిరుపేదలకు డబ్బులు ఇచ్చి వేయించుకోలేని దుస్థితి లో ఉండటం వలనసొంతడబ్బులతోకూడావేయించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల మేలుకోరి రైతులందరికీ జలకల పథకం ద్వారా కరెంటు మోటార్లను వేయించాలని కోరుతున్నారు.

14, 15 తేదీలలో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుందన్నారు. టీవీ స్టార్స్ లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని, అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్‌లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు. ప్రేక్షకుల్లానే, ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్స్‌లు వీక్షించారని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ ను రెండు టీమ్లుగా విభజించారని, ఈ రెండు టీమ్లకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు. ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్సు, ఆటలు, కుండ పగులగొట్టడం, సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.

అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర - పెదగంట్యాడ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యా నికేతన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందించారు. విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రాలు ధరించడమే కాకుండా, గంగిరెద్దు, హరిదాసు, జంగమయ్య, చెంచు, సోది మొదలగు వేషధారణలతో విద్యార్థులు హుషారుగా పాల్గొన్నారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు రాణి, సునీత, పద్మ, సరోజినీ తదితర ఉపాధ్యాయులు తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. గంగిరెద్ల నృత్యం, సన్నాయి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గిరీష్ పాఠశాలలో

76వ వార్డులో గాంధీనగర్ ఏపిగిరీష్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని బొమ్మల కొలువులు, భోగిమంటలు, ప్రసాదాలు, తందూరీలు, హరిదాసులతో సన్నాయి వాయిద్యాలు రంగు రంగుల ముగ్గులతో విద్యార్థులు ఆనందంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ భీమారెడ్డి శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ భ్రమరంభ, చిన్నా, పాఠశాల ఇంచార్జి సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కీ.శే.కొమరంరాజారావు మెమోరియల్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర - ఎటపాక: ఎటపాక మండలంలోని బండిరేవు గ్రామంలో బండి రేవు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కీ.శే. కొమరం రాజారావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు విజేతగా బండారుగూడెం జట్టు నిలిచింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొన్నాయి. గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్లో ఫైనల్ కు ఇస్సాపురం, బండారుగూడెం జట్లు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ గురువారం ఉదయం జరిగింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో విన్నర్‌గా బండారి గూడెం, రన్నర్‌గా ఇస్సాపురం జట్టు గెలిచాయి. విజేతలుగా నిలిచిన విన్నర్‌కు కొప్పుల రాంబాబు చేతుల మీదగా నగదు 10000 రూపాయలు, రన్నర్ గా రంబాల కార్తీక్ చేతుల మీదుగా జట్లకు 5000రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ టోర్నమెంట్ ట్రోఫీ బహుమతిని తులసి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో రంబాల నాగేశ్వరావు, కొప్పుల రాంబాబు, భీమయ్య పాస్టర్, గ్రామ పటేల్, నూపా వుంగరాజు, జలకం ముదిరాజు, ఉయ్కా సత్యనారాయణ, తెల్లం రాజేష్, నూపా సీతారామయ్య, జలకం సీతారామయ్య పాల్గొన్నారు.

మితిమీరిన వేగంతోనే 60 శాతం ప్రమాదాలు

విశాలాంధ్ర - కొయ్యూరు : మితిమీరిన వేగం డ్రైవింగ్ పట్ల అవగాహన లోపం కారణంగా అధిక శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సోషల్ డెవలప్మెంట్ ఆర్ అండ్ ఆర్ ఎక్స్పర్ట్ నెంబర్ చిరంజీవి ట్రైబల్ డెవలప్మెంట్ ఎక్స్పర్ట్ సిహెచ్ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో రహదారి భద్రతపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి శ్రీనివాసరావులతో పాటు హైవే రెసిడెన్షియల్ ఇంజనీర్ కోటేశ్వరరావు, బ్రిడ్జ్ ఇంజనీర్ మహ్మద్ లు హైవే రోడ్లలో ప్రయాణించేటప్పుడు రోడ్లను దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిమిషానికి రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణిస్తున్నారని,

దేశవ్యాప్తంగా సరాసరి ఏడాదికి 1,55,000 మంది ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రస్తుతం మన్యంలోని నిర్మించే జాతీయ రహదారి 516 ఈ పై అపోహలను విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమాదేవి పెద్దలు కనకరాజు మహేష్ రాజబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

సిమెంట్ రహదారి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని మేజర్ పంచాయతీ ఆయన చింతపల్లి పరిధిలోని మల్లవరం గ్రామంలో సిమెంటు రహదారి పనులు జోరందుకున్నాయి. సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య లు గురువారం మల్లవరం గ్రామంలో సుమారు రూ.12 లక్షల నిధులతో సిమెంట్ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో మల్లవరం గ్రామానికి సిమెంట్ రహదారులు నిర్మించాలని పలుమార్లు పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాలలో విద్యా, వైద్యం, త్రాగునీరు, సిమెంట్ రహదారుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌడుపల్లి ఎంపిటిసి మీనా కుమారి, లోవ, గుత్తేదారుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలుపై రాళ్లు విసిరిన నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వందేభారత్ రైలుపై రాళ్లు విసిరిన నిందితులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. నిందితులను గోశాల శంకర్, సిర్ల శివ రైల్వే కోర్టులో హాజరుపరిచారు. నిందితుడు శంకర్ రైల్వే గేట్ సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్దకు చందు, రాజులను పిలిపించి వందేభారత్ రైలుపై రాళ్లు రువ్వారు. ఆర్‌పిఎఫ్, జీఆర్‌పి, సిటీ పోలీసుల సంయుక్తంగా బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకున్నారు. గోశాల శంకర్ ఇతను కంచరపాలెం పీఎస్‌లో అనుమానిత షీటర్ అన్నారు. ఇతనిపై 04 ఆస్తి నేరాల కేసులు ఉన్నాయని తెలిపారు. రైలుపై రాళ్లు రువ్వినట్టు అంగీకరించారని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో వెస్ట్ ఏసీపీ, కంచరపాలెం సీఐ, టాస్క్‌ఫోర్స్ బృందాలు కేసును ఛేదించారు.

వీరసింహారెడ్డి విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: నందమూరి బాలకృష్ణ హీరోగా నటించి గురువారం విడుదలైన వీరసింహారెడ్డి సినిమా విజయోత్సవం సందర్భంగా స్థానిక నీలిమా చిత్రమందిర్‌లో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత కేక్ కట్ చేశారు. రాజకీయంగా, సినిమా రంగంలో నందమూరి బాలకృష్ణ విజయపరంపర కొనసాగుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, యాళ్ల వరహాలబాబు, ఎంపీటీసీ మల్లపురెడ్డి రమాకుమారి, బొండి కాశీవిశ్వనాథ్, చింతకాయల రాంబాబు, లెక్కల గోవింద్‌నాయుడు, జూరెడ్డి ప్రసాద్, కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు, సూరా సుబ్రమణ్యం, గుల్లా నాగరాజు, బోడపాటి శ్రీను, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూదం నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - వి.ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐ.పీ.ఎస్ వారు ఇచ్చిన ఆదేశాలు మేరకు చింతూరు సబ్ డివిజన్ ఏఎస్పీ మహేశ్వర రెడ్డి సూచనలు ప్రకారం ఏటపాక సిఐ గజేంద్ర కుమార్ పర్యవేక్షణలో వి.ఆర్. పురం మండలంలో ఎస్సై టి దుర్గాప్రసాద్ సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు జూద క్రీడలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ గ్రామాల్లో ఆటోపై మైక్ ద్వారా సంక్రాంతికి సంప్రదాయ క్రీడలు ముద్దు, జూదం వద్దు అనే నినాదంతో ప్రచారం చేశారు. ఆయన సంక్రాంతి సందర్భంగా ఎటువంటి జూద క్రీడలు అవకాశం ఇచ్చిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. కేవలం మన భారతీయ సంస్కృతిని తలపించేలా సంప్రదాయ క్రీడలు, ముగ్గుల పోటీలు వంటి సాంప్రదాయ ఆటలు మాత్రమే ఆడాలని ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలను దెబ్బతీసే పనులు ఆపండి

విశాలాంధ్ర - చింతూరు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చింతూరు డివిజన్ కమిటీ బిజేపి పార్టీ నాయకులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం భూములు అద్దె మూడు రెట్లు పెంచిన వాటిని వెంటనే తగ్గించాలని, రాజమండ్రి కొంతమూరు ఆంజనేయ స్వామి ప్రహరీ కూల్చివేతను ఆపాలని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఇతర మతాల వారిని హిందూ దేవస్థానంలో ప్రవేశాలు నిలుపుట గురించి పై విషయాలను రాష్ట్ర ప్రభుత్వమునకు తెలిపి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎయస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, బిజెపి మండల కన్వీనర్ డివిఎస్ఎన్ రమణ రెడ్డి, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాస్టర్ కార్డ్, లీఫ్, బేసిక్స్ సహకారంతో రైతులు సాధికారత

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మాస్టర్ కార్డ్ దాని ఫార్మ పాస్, ఏదైతే స్కేలబుల్ గ్రామీణ వ్యవసాయ డిజిటైజేషన్ పరిష్కారమో దాని నుంచి ఒక మిలియన్‌కి పైగా సన్నకారు రైతులకు భారతదేశంలో ప్రయోజనాన్ని అందించే మైలురాయిని చేరిందని నేడు ప్రకటించింది. ఫార్మ పాస్‌ని లెవేరేజ్ చేస్తూ, 2022లో దగ్గరదగ్గరగా రూ. 180 కోట్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తిని అమ్మకానికి మాస్టర్ కార్డ్ ప్రక్రియ చేసింది. లారెన్స్‌సెడేల్ ఆగ్రో ప్రాసెసింగ్ ఇండియా బేసిక్స్ సామాజిక ఎంట్రప్రైస్ గ్రూప్‌తో పని చేస్తూ, 2025 కల్లా 10 మిలియన్ల రైతులను కవర్ చేసే లక్ష్యాన్ని ఇప్పుడు ఈ చెల్లింపుల సాంకేతిక సంస్థ సెట్ చేసుకుంది. 2020 నుంచి మాస్టర్ కార్డ్, లీఫ్, బేసిక్స్ నాలుగు భారతీయ రాష్ట్రాలలో రైతులకు ఫైనాన్షియల్ ఇన్‌క్లూషన్, డిజిటల్ ప్రాప్యత మెరుగుపరిచే భాగస్వామ్యంలో ఉన్నాయి.

గండి పోచమ్మ ఆలయ నిర్మాణంపై సమీక్ష



విశాలాంధ్ర - దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురౌతున్న గొందూరు మాతృశ్రీ గండి పోచమ్మ ఆలయం పునర్నిర్మాణంపై ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో బుధవారం ఇంజనీరింగ్ నిపుణులు బృందం ఈఈ పాండురంగయ్య, ఏఈ దొరబాబు, మేఘా ఇంజనీరింగ్ ఏజీఎం క్రాంతి కుమార్‌లు ఆలయం ను సందర్శించారు. ప్లాన్‌పై సుదీర్ఘంగా చర్చించటం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి జీవి లక్ష్మీ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కొంతకాలంగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ నూతన నిర్మాణం కు శ్రీకారం చుట్టడం తో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించుకున్న విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు దంపతులు

వివేకానంద ఆశయాలు యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - కె.కోటపాడు: స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని నడవాలని పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాద రావు అన్నారు. గురువారం కె.కోటపాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద 160వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన జర్నలిస్టు సోదరులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పైలా ప్రసాద్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కుబిరెడ్డి రాధాకృష్ణలను శాలువాతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణం లో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యలమంచిలి ధర్మారావు, నేమాల సతీష్, కుబిరెడ్డి సన్నిబాబు, గజ్జి బాల గంగాధర్, నీలి శ్రీనివా సరావు, శిలపరశెట్టి వెంకట్రావు, వేగి రామారావు, నాయకులు బండారు నరసింహనాయుడు, వెలగల పైడం నాయుడు, ఫ్యాషన్ టెక్నాలజీ శ్రీనివాసరావు, భూపతి అప్పలరాజు, గజ్జి అప్పలనాయుడు, బండారు గడ్డి బాబు, పిల్లల రమణ, వేగి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: స్థానిక గ్రంథాలయంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామి

వివేకానంద చిత్రపటానికి విశ్రాంత ఉపాధ్యాయులు రొంగలి జానకి రామ్ నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాధికారిని బి సూర్యకళ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి గొంప అచ్చారావు, చదువరులు, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

యస్.రాయవరం: మండలంలోని రేవుపోలవరం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన సిఐ నారాయణరావు వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి, యువత వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళాలని పిలుపు నిచ్చారు. విశాఖపట్నం మెడికవర్ హాస్పటల్ బృందం బి.పి,షుగర్,ఈసిజి,క్యాన్సర్ స్కినింగ్ టెస్ట్

లు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ప్రభుత్వ నేత్ర వైద్య అధికారి మజ్జి గణపతిరావు సుమారు వంద మంది రోగులకు నేత్ర పరీక్షలు చేసి, పదిహేను మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. మెడికల్ క్యాంప్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ బొత్స లక్ష్మి కొండమ్మ,కల్పనా, చిన్ని కృష్ణ, అనిల్, గణపతిరావు పాల్గొన్నారు. రేవుపోలవరం యువతను సిఐ నారాయణరావు, వైద్యులు అభినందించారు.

పద్మనాభం: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురంలో స్వామి వివేకానంద 160 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బిజేపి ఉత్తరాంధ్ర జోన్ కిసాన్ మోర్చ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పా రావు పూలమాలలు వేశారు.

ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు గండి లక్ష్మి రావ్, పి.సాయి రమేష్, గంధ్రెడి వెంకట్రావు, పి.చిన్న రావు, నిమ్మ కాయల అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వ

ర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి 160వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ జి ఫౌండేషన్ దళాయి శివ విబి హ్యూమినిటీ ఫౌండేషన్ వెంకట అరవింద్, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మడసల శ్రీను, ఎక్స్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇమంది శ్రీనివాస్, కోశాధికారి రామలక్ష్మి, సెక్రెటరీ కార్తిక్ లోకేష్, ఆనంద్, గణేష్, శ్రీను, అప్పారావు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొమ్మది : జివియంసి జోన్ 2 మధురవాడ 7వ వార్డు చంద్రంపాలెం 59వ సచివాలయం లో స్వామి వివేకానంద 160 జయంతి సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, సీనియర్ నాయకులు పిళ్లా సూరిబాబు సచివాలయ కన్వీనర్లు జగుపిల్లి నరేష్, నాగోతి శాంతి, నాయకులు పీస రామారావు, పిళ్లా వెంకటరమణ, దుక్క వరం, పోతిన తాతబాబు, పోతిన కనకారావు సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం - ప్రతి సంవత్సరం జనవరి 12న జరుపబడుతుంది. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని, స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని, నేటి యువతే దేశానికి వెన్నెముక అని కొనియాడారు.

మొల్లినాయుడును హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: మొల్లినాయుడు హత్యకు కారకులైనవారిపై చర్యలుతీసుకోవాలని వడ్లపూడి ఎన్టీఆర్ నగర్, శ్రీరామనగర్ నివాసితులు గురువారం దువ్వాడ పోలీస్టేషన్కు తరలి వెళ్లి డిమాండ్ చేశారు. ప్రధాన సూత్రధారిని వదిలేసి ఒక్కరినే అరెస్టు చేయడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. హత్యపై అనేక అనుమానాలు ఉన్నాయని, లోతైన దర్యాప్తు చేపట్టాలని సీఐ శ్రీనివాసరావువద్ద ఏకరువు పెట్టారు.అక్రమ సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగిందని, అయితే యాకుబుపైనే నేరం నెట్టేసిపోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం తగదన్నారు. హత్య వెనుక మరి కొంత మంది హస్తముందని వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంచుతో వాహనచోదకుల ఇక్కట్లు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలో కురుస్తున్న మంచుతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. హుకుంపేట: మన్యంలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి, చలితీవ్రతకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. మంచు గడ్డలు కదుతుండడంతో చలితీవ్రతకు చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రతకు తాళలేకపోతున్న గిరిజనులు చలిమంటలు

కాగుతూ ఉపశమనం పొందుతు న్నారు. ఉదయం 11 గంటల వరకు మంచు తెరలు వీడటం లేదు.

మానసిక కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటుతో ఆత్మహత్యల నివారణ

విశాలాంధ్ర - సీలేరు: భారతదేశంలో మానసిక కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆత్మహత్యలు నివారించవచ్చునని అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రీ (వర్జీనియా టెక్ కారిల్లాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, రోనోకే, వర్జీనియా) (యూఎస్ఏ) కావూరి బుష్ అన్నారు. గురువారం సీలేరు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో మానసిక వైద్యనిపుణులు తక్కువగా ఉన్నారన్నారు. అమెరికాలో ప్రతీ 1000 మందికి ఒక కౌన్సిలర్, 10వేల మందికి ఒక మానసిక వైద్యుడు ఉన్నారని, అదే భారతదేశంలో ప్రతీ లక్షమందికి ఒక మానసిక వైద్యుడు ఉన్నారని ఆయనన్నారు. ఆత్మహత్యలు చేసుకునే వారు తమ బాధను ఎవ్వరికి చెప్పుకోలేక దిగమింగుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అదేవిధంగా తాగుడు, మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.